ప్రభాత
వెలుగు సక్సెస్
10.08.2019 శనివారం

# జమ్ము–కాశ్మీర్ బిట్స్

## ఆర్టికల్ 370 బిట్‌బ్యాంక్




### 370 రద్దుతో మార్పులు

| అప్పుడు | ఇప్పుడు |
|---|---|
| ద్వంద్వ పౌరసత్వం ఉండేది | ఏక పౌరసత్వం ఉంటుంది |
| ఇతర రాష్ట్రాలవారు ఆస్తులు, భూములు కొనకూడదు. | భారతీయ పౌరులెవరైనా కాశ్మీర్‌లో ఆస్తులు కొనుక్కోవచ్చు |
| అసెంబ్లీ కాలపరిమితి 6ఏళ్లు | అసెంబ్లీ కాలపరిమితి ఐదేండ్లు |
| ప్రత్యేక జెండా ఉండేది | ప్రత్యేక జెండా ఉండదు. |
| మైనారిటీలకు రిజర్వేషన్లు లేవు | మైనారిటీలకు 16శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. |
| పంచాయతీలకు హక్కులు, ఉచిత నిర్బంధ విద్య నిబంధన వర్తించవు | పంచాయతీలకు హక్కులతోపాటు, ఉచిత నిర్బంధ విద్య నిబంధన అమలవుతుంది. |
| ఆర్థిక ఎమర్జెన్సీని విధించే ఆర్టికల్ 360, సమాచార హక్కు చట్టం వర్తించవు | ఆర్టికల్ 360, సమాచార హక్కు చట్టం వర్తిస్తాయి. |

- ఆర్టికల్ 370 అంటే?
  **– భారత రాజ్యాంగంలోని 21వ భాగంలోని ఆర్టికల్ 370 ప్రకారం జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలు, రాజ్యాంగం, జెండా అమలులో ఉండడం.**
- ఆర్టికల్ 35 ఏ అనగా?
  **– కాశ్మీర్‌లో శాశ్వత నివాసానికి సంబంధించిన నిబంధన.**
- ఏ ఆర్టికల్‌ను ఉపయోగించి కేంద్రప్రభుత్వం జమ్ము కాశ్మీర్‌కున్న స్వయంప్రతిపత్తిని రద్దు చేసింది?
  **– ఆర్టికల్ 370 క్లాజ్ (3)**
- ఆర్టికల్ 370 క్లాజ్ (3) ఏం చెబుతుంది?
  **– భారత రాష్ట్రపతి ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా ఆర్టికల్ 370 అమలును నిలిపివేసే లేదా సవరించే అధికారం ఉంది.**
- జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు, పునర్వ్యవస్థీకరణ బిల్లు - 2019ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా మొదట ఏ సభలో ప్రవేశపెట్టారు?
  **– రాజ్యసభ**
- కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370 అధికరణ రద్దు చేసేందుకు ఉద్దేశించిన తీర్మానాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యసభలో ఎప్పుడు ప్రవేశపెట్టారు?
  **– 2019 ఆగస్టు 5 (అదేరోజు రాజ్యసభ ఆమోదించింది)**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర విభజన బిల్లు, ఆర్టికల్ 370 రద్దు బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది?
  **– 2019 ఆగస్టు 6**
- జమ్ము కాశ్మీర్ విభజన బిల్లును రాజ్యసభ ఎంత మెజారిటీతో ఆమోదించింది?
  **– 125 : 61**
- జమ్ము కాశ్మీర్ విభజన బిల్లును లోక్‌సభ ఎంత మెజారిటీతో ఆమోదించింది?
  **– 370 : 70**
- ఆర్టికల్ 370 రద్దు తీర్మానానికి లోక్‌సభలో లభించిన మెజారిటీ ఎంత?
  **– 351 : 72**
- పార్లమెంటు సిఫార్సు మేరకు, మొదటి క్లాజ్ మినహా ఆర్టికల్ 370లోని అన్ని నిబంధనల అమలును ఏ తేదీ నుంచి నిర్వీర్యం చేసినట్లు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు?
  **– 2019 ఆగస్టు 5**
- ఏ పేరుతో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్రపతి జారీచేశారు?
  **– రాజ్యాంగ(జమ్ముకాశ్మీర్‌కు వర్తింపు) ఉత్తర్వులు – 2019**
- రాజ్యాంగ (జమ్ముకాశ్మీర్‌కు వర్తింపు) ఉత్తర్వులు - 2019 అమల్లోకి రాగానే ఏవి రద్దు కానున్నాయి?
  **– రాజ్యాంగ(జమ్ము కాశ్మీర్‌కు వర్తింపు) ఉత్తర్వులు – 1959**
- ఆర్టికల్ 370 క్లాజ్ (3)లో 'రాష్ట్ర రాజ్యాంగ శాసనసభ'కు బదులుగా ఇప్పుడు ఏమని చదవాలి?
  **– రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ**
- జమ్ము కాశ్మీర్ విభజన చట్టం ప్రకారం రాష్ట్రాన్ని ఎన్ని కేంద్రపాలిత ప్రాంతాలుగా విడగొట్టారు?
  **– అసెంబ్లీతో కూడిన జమ్ము – కాశ్మీర్, అసెంబ్లీ లేని లడఖ్**
- ప్రస్తుతం భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య?
  **– 28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాలు**
- జమ్ము కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొందక ముందు దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య?
  **– 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు**
- దేశంలో అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాలు ఎన్ని? ఏవి?
  **– 3 (ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్ము కాశ్మీర్)**
- విభజనబిల్లు ప్రకారం జమ్ము కాశ్మీర్ శాసనసభలో మంత్రిమండలి శాతం ఎంత ఉండాలి?
  **– 10 శాతానికి మించకూడదు**
- విభజన బిల్లు ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్ జమ్ము కాశ్మీర్ శాసనసభకు ఎంతమంది శాసనసభ్యులను నామినేట్ చేస్తారు?
  **– ఇద్దరు( సభలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తే మహిళా సభ్యులను నామినేట్ చేయవచ్చు)**
- జమ్ము కాశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం శాసనసభ్యుల సంఖ్య ఎంతకు చేరనుంది?
  **– 114**
- 114 శాసనసభ స్థానాలలో 'పాక్ ఆక్రమిత కాశ్మీర్'లో ఖాళీగా చూపించే స్థానాల సంఖ్య?
  **– 24 సీట్లు**
- జమ్ముకాశ్మీర్‌లో ఎన్ని లోక్‌సభ స్థానాలున్నాయి?
  **– 5**
- లడఖ్‌లో ఎన్ని లోక్‌సభ స్థానాలున్నాయి?
  **– ఒకటి**
- ఉమ్మడి జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో ఎన్ని జిల్లాలున్నాయి?
  **– 22(జమ్ములో 10, కాశ్మీర్‌లో 10, లడఖ్‌లో 2జిల్లాలున్నాయి)**
- మతాలవారీగా జమ్ము కాశ్మీర్‌లో జనాభా?
  **– ముస్లింలు 68.31శాతం, హిందువులు – 28.43, సిక్కులు – 1.87శాతమున్నారు.**
- 'రూఫ్ ఆఫ్ ది వరల్డ్' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
  **– లడఖ్**
- జమ్ము కాశ్మీర్ అధికార భాష?
  **– ఉర్దూ**
- ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద కేంద్రపాలిత ప్రాంతమేది?
  **– జమ్ము కాశ్మీర్ (రెండో అతిపెద్ద యూటీ లడఖ్)**
- జమ్ము కాశ్మీర్ విస్తీర్ణమెంత?
  **– 42, 241 చదరపు కిలోమీటర్లు**
- లడఖ్ విస్తీర్ణమెంత?
  **– 59,146 చదరపు కిలోమీటర్లు (మొత్తం రాష్ట్ర విస్తీర్ణంలో 58.33శాతం)**
- లడఖ్‌లో మొత్తం ఎన్ని జిల్లాలున్నాయి?
  **– రెండు (లేహ్, కార్గిల్)**
- లడఖ్‌లో జనాభా ఎంత?
  **– 2,74,289(మొత్తం రాష్ట్ర జనాభాలో 2.18శాతం)**
- జమ్ము కాశ్మీర్‌లో ఏ సంవత్సరం వరకు లోక్‌సభ నియోజకవర్గాల పెంపు చేయరాదన్న నిబంధన అమలులో ఉంది?
  **– 2026**
- ఆర్టికల్ 370 రద్దు చేస్తే తలెత్తే న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి ఏర్పాటు చేసిన కోర్ కమిటీ ఛైర్మన్, సభ్యులెవరు?
  **– ఛైర్మన్ రవిశంకర్ ప్రసాద్(న్యాయశాఖమంత్రి), న్యాయశాఖ కార్యదర్శి అలోక్ శ్రీవాత్సవ్, హోంశాఖ అదనపు కార్యదర్శి ఆర్ఎస్ వర్మ, అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్, హోంశాఖ కార్యదర్శి రాజీవ్ గౌబా సభ్యులుగా ఉన్నారు.**
- ఆర్టికల్ 370 రద్దయ్యేవరకు చాప మీదనే నిద్రపోతానని ఏ రాష్ట్రానికి చెందిన మంత్రి శపథం చేశారు?
  **– రాజస్థాన్‌కు చెందిన మదన్ దిలావర్ (ఈయన 5సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు మంత్రిగా పనిచేశారు)**
- జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిందెవరు?
  **– ఎంఎల్ శర్మ**
- ఆర్టికల్ 370 రద్దు చేస్తున్న సమయంలో జమ్ము కాశ్మీర్ రాష్ట్ర డీజీపీ ఎవరు?
  **– దిల్‌బాగ్ సింగ్**
- జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు సమయంలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరు ఉన్నారు?
  **– బీవీఆర్ సుబ్రమణ్యం (1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి)**
- ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్ము కాశ్మీర్ రాష్ట్ర గవర్నర్ ఎవరు?
  **సత్యపాల్ మాలిక్**
- కేంద్రపాలిత ప్రాంతం అంటే?
  **– అధికారం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటే దానిని కేంద్రపాలిత ప్రాంతంగా పరిగణిస్తారు. దీంట్లో అసెంబ్లీ ఉండదు. లెఫ్టినెంట్ గవర్నర్ సాయంతో పాలన సాగుతుంది.**
- అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతమనగా?
  **– సీఎం, మంత్రివర్గంతో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్న వాటిని అసెంబ్లీతో కూడిన యూటీగా పేర్కొంటారు.**
- అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాల్లో రాష్ట్రపతికి ప్రతినిధిగా ఎవరు ఉంటారు?
  **– లెఫ్టినెంట్ గవర్నర్**
- ఆర్టికల్ 370 రద్దుకు సహకరించిన పార్టీలేవి?
  **– బీఎస్పీ, బీజేడీ, అన్నాడీఎంకే, టీడీపీ, టీఆర్ఎస్, వైసీపీ, ఆప్, శివసేన, శిరోమణి అకాలీదళ్**
- ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించిన పార్టీలు?
  **– కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఎన్‌సీపీ, ఆర్‌జేడీ, సీపీఐ, సీపీఎం, జేడీయూ, ఎస్పీ, పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్**
- కాశ్మీర్ గురించి ప్రస్తావించిన గ్రంథం?
  **– కల్హణుడు రాసిన రాజతరంగిణి**
- కశ్మీరియత్ అనగా?
  **– ముస్లిం మతంలోని సూఫీతత్వంతో ప్రభావితమైన జీవన విధానం**
- ఏ ఒప్పందం ప్రకారం జమ్ము కాశ్మీర్ స్వతంత్ర రాజ్యంగా ఆవిర్భవించింది?
  **– అమృత్‌సర్ ఒప్పందం**
- అమృత్‌సర్ ఒప్పందం ఎవరెవరికి మధ్య కుదిరింది?
  **– జమ్ము పాలకుడు రాజా గులాబ్ సింగ్‌కు, బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీకి మధ్య**
- జమ్ము మహారాజైన గులాబ్‌సింగ్ ఏ వంశానికి చెందినవారు?
  **– డోగ్రా వంశం**
- గులాబ్ సింగ్ అనంతరం జమ్ము కాశ్మీర్ రాజ్యాధికారాన్ని చేపట్టింది ఎవరు?
  **– రణబీర్‌సింగ్**
- రాజా హరిసింగ్ ఏ సంవత్సరంలో కాశ్మీర్ పాలన చేపట్టారు?
  **– 1925**
- 1946 మే నెలలో రాజా హరిసింగ్‌కు వ్యతిరేకంగా 'క్విట్ కాశ్మీర్' ఉద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
  **– షేక్ అబ్దుల్లా**
- ఇండియా-పాకిస్థాన్‌లుగా విభజించాలని మౌంట్ బాటన్ ఎప్పుడు ప్రతిపాదించారు?
  **– 1947 జూన్ 3**
- స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలోని మొత్తం స్వదేశీ సంస్థానాల సంఖ్య?
  **– 562**
- స్వాతంత్ర్యం అనంతరం ఇండియాలో విలీనానికి ఒప్పుకోని సంస్థానాలేవి?
  **– జమ్ము కాశ్మీర్, హైదరాబాద్, జునాగఢ్**
- జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో తొలి రాజకీయ పార్టీని ఎవరు స్థాపించారు?
  **– షేక్ అబ్దుల్లా**
- 'కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్స్'ను షేక్ అబ్దుల్లా ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
  **– 1932**
- 'కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్స్'ను 'నేషనల్ కాన్ఫరెన్స్'గా ఎప్పుడు మార్చారు?
  **– 1939**
- షేర్ - ఏ - కాశ్మీర్‌గా ఎవరిని పిలుస్తారు?
  **– షేక్ అబ్దుల్లా**
- పాకిస్థాన్ ఏ సంవత్సరంలో జమ్ము కాశ్మీర్‌పై దండయాత్ర చేసింది?
  **– 1947 అక్టోబర్ 20**
- కాశ్మీర్ రాజు ఏ సంవత్సరంలో పాకిస్థాన్‌తో యథాతథ స్థితి ఒప్పందం(స్టాండ్ స్టిల్ అగ్రిమెంట్) కుదుర్చుకున్నారు?
  **– 1947**
- కాశ్మీర్‌పై దాడి అనంతరం ఏయే ప్రాంతాలు పాకిస్థాన్ ఆధీనంలో ఉండిపోయాయి?
  **– గిల్గిట్ – బాల్టిస్థాన్ ప్రాంతాలు(పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నాయి)**
- భారత - పాక్ మధ్య లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్‌వోసీ)ను ఎప్పుడు నిర్ణయించారు?
  **– 1949 జనవరి 1(అదే రోజు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది)**
- కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి దృష్టికి ఇండియా ఏ సంవత్సరంలో తీసుకెళ్లింది?
  **– 1948**
- 1947 ఆగస్టు 15 నాటికి జమ్ము కాశ్మీర్ ఒక ప్రత్యేక దేశంగా ఉంది. అప్పుడు కాశ్మీర్‌ను ఏ పేరుతో పిలుస్తున్నారు?
  **– ముల్క్ – ఏ – కాశ్మీర్**

(మిగతా 5వ పేజీలో)

(4వ పేజీ తరువాయి)

- జమ్ము కాశ్మీర్ భారత్‌లో విలీనం చేసే ఒప్పందంపై నెహ్రూ, మహారాజా హరిసింగ్‌లు ఏ సంవత్సరంలో సంతకాలు చేశారు?
**– 1947 అక్టోబర్ 26**
- ఈ విలీన ఒప్పందం ప్రకారం ఏయే అంశాలు భారత పార్లమెంటు పరిధిలోకి వస్తాయి?
**– రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్స్**
- పార్ట్-బి రాష్ట్రాల పరిపాలన గురించి వివరించే 238వ ప్రకరణను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు?
**– 1956, 7వ రాజ్యాంగ సవరణ**
- జమ్ము కాశ్మీర్‌కే ప్రత్యేకమైన 370 ఆర్టికల్‌ను ఎవరు రూపొందించారు?
**– గోపాలస్వామి అయ్యంగార్**
- ఆర్టికల్ - 370ని ఏ సంవత్సరంలో భారత రాజ్యాంగంలో ఎప్పుడు చేర్చారు?
**– 1949 అక్టోబర్ 17న**
- 370 ఆర్టికల్‌ను భారత రాజ్యాంగంలో ఎన్నో భాగంలో పొందుపరిచారు
**– 21వ భాగం**
- మౌలిక రాజ్యాంగంలో జమ్ము కాశ్మీర్ ఏ కేటగిరీ రాష్ట్రంగా ఉండేది?
**– పార్ట్ – బి**
- జమ్ము కాశ్మీర్‌కు రాజ్యాంగంలోని ఏ భాగం వర్తించదు?
**– 6వ భాగం**
- సదర్ - ఇ - రియాసత్ అనగా?
**– రాజ్యాధినేత**
- సదర్ - ఇ - రియాసత్‌ను తర్వాత ఎలా మార్చారు?
**– గవర్నర్**
- జమ్ము కాశ్మీర్‌కు చివరి సదర్ - ఇ - రియాసత్ ఎవరు?
**– మహారాజా కరణ్‌సింగ్**
- జమ్ము కాశ్మీర్‌లో మొట్టమొదటిసారిగా గవర్నర్ పాలనను ఎప్పుడు విధించారు?
**– 1977 మార్చి 27**
- ఇండియాలో రద్దు చేసిన ఏ ప్రాథమిక హక్కు జమ్ము కాశ్మీర్‌లో కొనసాగింది?
**– ఆర్టికల్ 31 (ఆస్తి హక్కు)**
- భారత రాజ్యాంగానికి చేసిన సవరణలు జమ్ము కాశ్మీర్‌కు వర్తించాలంటే రాష్ట్రపతి ఏ నిబంధన ప్రకారం ప్రత్యేక ఆదేశాన్ని జారీ చేయాలి?
**– ఆర్టికల్ 370(1)**
- ఆర్టికల్-370 ప్రకారం జమ్ము కాశ్మీర్ ప్రత్యేకతలు?
**– విదేశీ వ్యవహారాలు, సమాచార, రక్షణ శాఖలకు సంబంధించిన చట్టాలు మినహా ఇతర విషయాలలో జమ్ము కాశ్మీర్‌కు వర్తించేలా పార్లమెంటు చట్టాలు తెస్తే దానికి ఆ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి.**
- ఆర్టికల్ 370లో పేర్కొన్న నిబంధనల అమలు కోసం రాష్ట్రపతి రాజ్యాంగ ఆదేశాన్ని ఏ సంవత్సరంలో విడుదల చేశారు?



**జమ్ముకాశ్మీర్ ప్రత్యేక జెండా ఏది?**
**– ఎరుపు రంగులో నాగలి గుర్తుతోపాటు, 3 చారలుంటాయి(ఇవి జమ్ము, కాశ్మీర్, లడఖ్‌లను సూచిస్తాయి)**



**– 1950**
- భారత ప్రభుత్వం, జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం తమ భవిష్యత్ సంబంధాల కోసం 1952లో కుదుర్చుకున్న ఒప్పందం?
**– ఢిల్లీ ఒప్పందం**
- ఢిల్లీ ఒప్పందం ప్రకారం జమ్ము కాశ్మీర్ భారత్‌లో రాష్ట్రంగా కొనసాగేందుకు ఎప్పుడు అంగీకరించింది?
**– 1954**
- ప్రధాని నెహ్రూ సూచనల మేరకు రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ఉత్తర్వుల ద్వారా భారత రాజ్యాంగంలో పొందుపర్చిన నిబంధన?
**– 35 (ఏ)**
- 1954 మే 14న రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా పొందుపర్చిన 35 (ఏ) నిబంధన ఉద్దేశం?
**– జమ్ము కాశ్మీర్‌లో స్థానికుల గుర్తింపు, హక్కులకు సంబంధించిన అంశాలు**
- జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?
**– 1951 అక్టోబర్ 31**
- ప్రత్యేక రాజ్యాంగాన్ని ఎప్పుడు ఆమోదించారు?
**– 1956 నవంబర్ 17 (అదే రోజు రాజ్యాంగ సభను రద్దు చేశారు)**
- జమ్ము కాశ్మీర్‌లో నూతన రాజ్యాంగం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
**– 1957 జనవరి 26**
- ఇండియాలో ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా ఉన్న ఏకైక రాష్ట్రం?
**– జమ్ము కాశ్మీర్**
- జమ్ము కాశ్మీర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయంలో జమ్ము పాలకుడు ఎవరు?
**– మహారాజా కరణ్‌సింగ్**
- జమ్ము కాశ్మీర్ రాజ్యాంగంలోని భాగాలు, షెడ్యూళ్ల సంఖ్య?
**– 13 భాగాలు, 7 షెడ్యూళ్లు**
- ప్రత్యేక రాజ్యాంగం ప్రకారం కాశ్మీర్‌లో శాశ్వత నివాసితులు ఎవరు?
**– 1911 సంవత్సరానికి ముందు పుట్టినవారు, 1954 మే 14 కంటే ముందు కాశ్మీర్‌లో 10 సంవత్సరాలు స్థిర నివాసమున్నవారు (లేదా) 1954 మార్చి 1 తర్వాత పాకిస్తాన్‌కు వెళ్లి తిరిగి జమ్ముకు స్థిర నివాసం ఉండేందుకు వచ్చినవారు.**




- ఆర్టికల్ 370 తాత్కాలికం కాదని 'భారత రాజ్యాంగంలో శాశ్వత అంతర్భాగం' అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?
**– ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ సంతోష్ గుప్తా కేసు**
- ఆపరేషన్ గిబ్రాల్టర్ పేరుతో పాకిస్తాన్ భారత్‌లో మారణహోమం సృష్టించటానికి పన్నాగాలు రచించడంతో ఇరుదేశాల మధ్య ఎప్పుడు యుద్ధం జరిగింది?
**– 1965**
- రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యధికంగా యుద్ధట్యాంకులు వినియోగించిన యుద్ధం?
**– ఇండియా– పాక్ యుద్ధం (1965)**
- అమెరికా, రష్యాల దౌత్యపర జోక్యంతో నిలిచిన భారత్-పాక్ యుద్ధం అనంతరం అమల్లోకి వచ్చిన ఒప్పందం?
**– తాష్కెంట్ డిక్లరేషన్**
- తాష్కెంట్ ఒప్పందంపై భారత్-పాక్‌లు ఎప్పుడు సంతకాలు చేశాయి?
**– 1966 జనవరి 10**
- భారత్ – చైనా మధ్య యుద్ధం ఎప్పుడు జరిగింది?
**– 1962(దీని ఫలితంగా చైనా ఆక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది)**
- ఆక్సాయ్‌చిన్ చైనాలోని ఏ భూభాగ పరిధిలోకి వస్తుందని చైనా వాదిస్తుంది?
**– జింగ్‌యాంగ్ యువైగ్యుర్**
- ఆక్సాయ్‌చిన్ ప్రాంతంలో ఉన్న తాత్కాలిక సరిహద్దును ఏ పేరుతో పిలుస్తున్నారు?
**– వాస్తవాధీన రేఖ**
- 1865లో ఆక్సాయ్‌చిన్ కాశ్మీర్‌లో భాగంగా పేర్కొంటూ సరిహద్దులు నిర్ణయించిన సివిల్ సర్వీసెస్ అధికారి ఎవరు?
**– విలియం జాన్సన్(ఈయన పేరుమీదుగానే ఈ సరిహద్దును 'జాన్సన్ లైన్'గా పిలుస్తున్నారు)**
- ఆక్సాయ్‌చిన్ విస్తీర్ణమెంత?
**– 37,244 చదరపు కిలోమీటర్లు**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన 1987 ఎన్నికల్లో ఫరూక్ అబ్దుల్లా ఏ పార్టీతో పొత్తు పెట్టుకుని గెలిచారు?
**– కాంగ్రెస్**
- 1962 యుద్ధంతో వివాదాస్పదంగా మారిన ప్రాంతమేది?
**– ఆక్సాయ్‌చిన్**
- ఆక్సాయ్ చిన్ సరిహద్దు ఏ రెండు దేశాల మధ్య విస్తరించి ఉంది?
**– భారత్ – చైనా**
- ఆక్సాయ్‌చిన్ సరిహద్దు జాన్సన్ లైన్ గుండా ఏ రెండు ప్రాంతాల మధ్య 1200 కిలోమీటర్ల మేర చైనా రోడ్డును నిర్మించింది?
**– టిబెట్ – జింజియాంగ్ మధ్య**
- ఒకే దేశం ఒకే రాజ్యాంగం అనే నినాదంతో ఆవిర్భవించిన సంస్థ ఏది?
**– భారతీయ జనసంఘ్**
- భారతీయ జనతా పార్టీకి పూర్వరూపమైన జనసంఘ్‌ను ఎవరు స్థాపించారు?
**– శ్యామప్రసాద్ ముఖర్జీ**
- 370 అధికరణను రద్దు చేయాల్సిందేనంటూ అటల్ బిహారీ వాజ్‌పేయితో కలిసి శ్యామప్రసాద్ ముఖర్జీ ఎలాంటి అనుమతి లేకుండా కాశ్మీర్‌లో ఎప్పుడు అడుగు పెట్టారు?
**– 1953 మే 11**
- కాశ్మీర్ పోలీసుల అదుపులో ఉన్న శ్యామప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పదంగా ఎప్పుడు మరణించారు?
**– 1953 జూన్ 23**
- శ్యామప్రసాద్ ముఖర్జీ మరణానంతరం కాశ్మీర్‌లో చోటు చేసుకున్న పరిణామాలేంటి?
**– జమ్ము కాశ్మీర్‌లో పర్మిట్ వ్యవస్థను రద్దు చేశారు. ఎన్నికల కమిషన్, కాగ్ అధికారాలను కాశ్మీర్‌కు వర్తింపజేశారు. కాశ్మీర్ ప్రధానమంత్రి హోదా తొలగిపోయింది.**
- జమ్ము కాశ్మీర్ భారత్‌లో విలీన ఒప్పందంపై సంతకం చేసిన గవర్నర్ జనరల్?
**– లార్డ్ మౌంట్‌బాటన్**
- తూర్పు పాకిస్తాన్(బంగ్లాదేశ్) విషయంలో భారత్-పాక్ మధ్య యుద్ధం ఎప్పుడు జరిగింది?
**– 1971**
- భారత్-పాక్ యుద్ధ సమయంలో బంగ్లా పాలకుడు ఎవరు?
**– షేక్ ముజీబ్‌ర్ రెహ్మాన్**
- బంగ్లా విముక్తి అనంతరం భారత్ స్వాధీనం చేసుకున్న కాశ్మీర్‌లోని ప్రాంతాలను ఏ ఒప్పందం ప్రకారం తిరిగి పాక్‌కు అప్పగించింది?
**– లాహోర్ ఒప్పందం**
- ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కార్గిల్ యుద్ధం ఎప్పుడు జరిగింది?
**– 1999 జూన్ 3**
- 2019 జులై 26 నాటికి కార్గిల్ యుద్ధం జరిగి ఎన్ని సంవత్సరాలు పూర్తి చేసుకుంది?
**– 20 సంవత్సరాలు**
- నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ లాహోర్‌కు బస్సుయాత్రను ఎప్పుడు చేశారు?
**– 1999 ఫిబ్రవరిలో**
- కార్గిల్ విజయ్ దివస్‌ను ఎప్పుడు నిర్వహిస్తారు?
**– జులై 26**
- కార్గిల్ యుద్ధానికి దారితీసిన పరిస్థితులు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన తీసుకోవాల్సిన చర్యలపై ఎవరి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేశారు?
**– కె. సుబ్రమణ్యం**
- భారత్ - పాక్ మధ్య సిమ్లా ఒప్పందం ఎప్పుడు జరిగింది?
**– 1972 జులై 22**
- 1971 డిసెంబర్ 17 నాటి కాల్పుల విరమణ రేఖను ఏ ఒప్పందం ప్రకారం 'లైన్ ఆఫ్ కంట్రోల్'గా మార్చారు?
**– సిమ్లా ఒప్పందం (1972)**
- కాశ్మీర్ వివాదం పూర్తిగా భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక అంశమని ఏ ఒప్పందంలో పేర్కొన్నారు?
**– సిమ్లా ఒప్పందం**
- సిమ్లా ఒప్పందంపై సంతకాలు చేసినవారు?
**– భారత ప్రధాని ఇందిరాగాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో**
- భారత్-పాక్ రెండూ అణ్వాయుధ దేశాలుగా అవతరించి, ద్వైపాక్షిక సంబంధాలు క్షీణిస్తున్న సమయంలో ఉద్రిక్తతలను నివారించే దిశగా 1999లో కుదిరిన ఒప్పందం?
**– లాహోర్ ప్రకటన**
- లాహోర్ ప్రకటన జరిగిన సంవత్సరం?
**– 1999 ఫిబ్రవరి 21**
- లాహోర్ ప్రకటనపై సంతకాలు చేసిన వారు?
**– భారత ప్రధాని వాజ్‌పేయి, పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్**
- జమ్ము కాశ్మీర్‌లో తొలిసారిగా ఏ సంవత్సరంలో ఎన్నికలు నిర్వహించారు?
**– 1951**
- జమ్ము కాశ్మీర్‌లో ఎన్ని సభలున్నాయి?
**– రెండు (విధానసభ, విధాన పరిషత్)**
- కాశ్మీర్‌లో విధాన సభ, పరిషత్ సభ్యుల సంఖ్య ఎంత?
**– విధాన సభ సభ్యులు 111, పరిషత్ సభ్యులు – 36**

(మిగతా 6వ పేజీలో)

# జమ్ము–కాశ్మీర్ బిట్స్




(5వ పేజీ తరువాయి)

- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు రిజర్వు చేసిన సీట్లు ఎన్ని?
  **– 24**
- పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం నుంచి ఎన్నుకోబడిన సభ్యులను ఖాళీగా చూపిస్తున్న పిదప జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ సభ్యుల సంఖ్య ఎంతగా భావించాలి?
  **– 87(జమ్ము నుంచి 37, కాశ్మీర్ నుంచి 46, లడఖ్ నుంచి 4)**
- రాష్ట్ర శాసనసభకు గవర్నర్ ఎంత మంది మహిళలను నామినేట్ చేస్తారు?
  **– ఇద్దరు**
- జమ్ము కాశ్మీర్‌లో లోక్‌సభ స్థానాలెన్ని?
  - 6
- కాశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన 1993లో ఎవరి నేతృత్వంలో జరిగింది?
  **– జగన్‌మోహన్**
- చివరిసారిగా పూర్తిస్థాయి నియోజకవర్గ విభజన ఏ సంవత్సరంలో జరిగింది?
  **– 1995**
- జమ్ము కాశ్మీర్‌లో గవర్నర్ పాలనను తొలిసారిగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
  **– 1977**
- రాజ్యాంగంలోని 356 అధికరణను(రాష్ట్రపతి పాలన) జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ఏ సంవత్సరంలో వర్తింపజేశారు?
  **– 1964**
- మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి పాలనను ఏ సంవత్సరంలో విధించారు?
  **– 1986**
- ఒకే కుటుంబం నుంచి తాత, తండ్రి, మనవడు ముగ్గురు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు?
  **– షేక్ అబ్దుల్లా, ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా**
- షేక్ అబ్దుల్లా ఆత్మకథ పేరు?
  **– అతిష్ ఎ చినార్**
- భారత్, పాకిస్థాన్ రెండు దేశాల నుంచి కాశ్మీర్ వేరుపడాలని పోరాడింది ఎవరు?
  **– యాసిన్ మాలిక్**
- యాసిన్ మాలిక్ ఏర్పాటు చేసిన సంస్థ?
  **– జమ్ము కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్**
- 2007లో యాసిన్ మాలిక్ ఏర్పాటు చేసిన మరో సంస్థ?
  **– సఫర్ ఏ ఆజాదీ**
- జమ్ము కాశ్మీర్‌లో తొలి రాజకీయ పార్టీగా గుర్తింపు పొందిన పార్టీ ఏది?
  **– ముస్లిం కాన్ఫరెన్స్**
- ఉగ్రవాదుల మరణాలకు నిరసనగా రాస్తారోకోలకు పిలుపునిచ్చే తెహ్రీక్ ఏ హురియత్ పార్టీ స్థాపకుడు ఎవరు?
  **– సయ్యద్ అలీ షా గిలానీ**
- కాశ్మీర్ సమస్యకు స్వాతంత్ర్యం ఒక్కటే పరిష్కారమన్న అంశంపై సదస్సు నిర్వహించినందుకు గానూ ఎవరెవరిపై భారత ప్రభుత్వం దేశ ద్రోహం కేసు నమోదు చేసింది?
  **– సయ్యద్ గిలానీ, అరుంధతీ రాయ్, వరవరరావు**
- కశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రప్రభుత్వం 2010 అక్టోబర్‌లో ఎవరి అధ్యక్షతన జమ్ము కాశ్మీర్‌కు సంబంధించి మధ్యవర్తుల బృందాన్ని నియమించింది?
  **– ప్రముఖ జర్నలిస్టు దిలీప్ పడ్గావంకర్**
- మధ్యవర్తుల ఒప్పందం ఏ సంవత్సరంలో తన నివేదికను కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు సమర్పించింది?
  **– 2011 అక్టోబర్**
- 370 నిబంధన రద్దుకు ముందు జమ్ము కాశ్మీర్ శాసనసభ్యుల పదవీకాలమెంత?
  **– 6 సంవత్సరాలు**
- జమ్ము కాశ్మీర్ రాజ్యాంగం ప్రకారం ఆ రాష్ట్రంలో ఏ సందర్భాలలో జాతీయ అత్యవసర పరిస్థితి విధించవచ్చు?
  **– యుద్ధం, విదేశీ దురాక్రమణ**
- ఆర్టికల్ 370ను రద్దు చేసి జమ్మూకాశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడానికి ప్రవేశపెట్టిన బిల్లు పేరు?
  **– జమ్మూ అండ్ కాశ్మీర్ రీఆర్గనైజేషన్ బిల్ 2019**
- జమ్మూకాశ్మీర్‌లో గవర్నర్ పాలన ఎప్పుడు విధించారు?
  **– 2016 జనవరి 8**
- జమ్మూకశ్మీర్‌లో 1977 నుంచి గవర్నర్ పాలన విధించడం ఇది ఎన్నోసారి?
  **– ఎనిమిదోసారి (2008 నుంచి నాలుగోసారి)**
- జమ్మూకాశ్మీర్ మొదటి మహిళా ముఖ్యమంత్రి ఎవరు?
  **– మెహబూబా ముఫ్తీ**
- జమ్మూకశ్మీర్ చివరి ముఖ్యమంత్రి ఎవరు?
  **– మెహబూబా ముఫ్తీ**
- మెహబూబా ముఫ్తీ జమ్మూ కాశ్మీర్ కు ఎన్నవ ముఖ్యమంత్రి ?
  **– 13**
- ముఫ్తీ మొహమ్మద్ సయీద్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేశారు?
  **– 2015 మార్చి 1**
- మెహబూబా ముఫ్తీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేశారు?
  **– 2016 ఏప్రిల్ 4న**
- జమ్మూ కాశ్మీర్ చివరి ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఎప్పుడు రాజీనామా చేశారు?
  **– 2018 జూన్ 19**
- 2015 మార్చి లో పీడీపీ ఏ పార్టీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది?
  **– బీజేపీ**
- మెహబూబా ముఫ్తీ దేశంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్నో ముస్లిం మహిళ?
  **– 2వ**
- దేశంలో మొదటి ముస్లిం మహిళా సీఎం ఎవరు?
  **– సైదా అన్వరా (అస్సాం–1980)**
- జమ్మూ కాశ్మీర్‌లో 2014లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయి?
  **– బీజేపీ–25, పీడీపీ–28, నేషనల్ కాన్ఫరెన్స్–15, కాంగ్రెస్–12 , ఇతరులు–7**
- జమ్మూకాశ్మీర్‌కు సరిహద్దుగా ఉన్న దేశాలు ఎన్ని?
  **– 3**
- జమ్మూకాశ్మీర్‌కు సరిహద్దుగా ఉన్న దేశాలు ఏవి?
  **– పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, చైనా**
- అసెంబ్లీతో కూడిన జమ్ము కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి ఏ దేశాలతో సరిహద్దులున్నాయి?
  **– పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, చైనా**
- లడఖ్‌తో సరిహద్దు పంచుకునే దేశమేది?
  **– చైనా**
- ఆర్టికల్ 371 ప్రధాన ఉద్దేశాలేంటి?
  **– వివిధ రాష్ట్రాలలో వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయటం, ప్రత్యేక పరిరక్షణలు కల్పించడం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రయోజనాలను రక్షించటం**
- భారత రాజ్యాంగంలోని 21వ భాగంలో 371 నుంచి 371(జె) వరకు గల నిబంధనలు ఎన్ని రాష్ట్రాలకు ప్రత్యేక పరిరక్షణలు పొందుపర్చింది?
  **– 11 రాష్ట్రాలు**
- రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రకారం మహారాష్ట్రలోని విదర్భ, మరఠ్వాడాతోపాటు మిగిలిన ప్రాంతాలకు, గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్‌తోపాటు మిగిలిన భూభాగాలకు గవర్నర్ స్వతంత్ర అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేస్తారు?
  **– 371 నిబంధన**
- 371 (ఎ) నిబంధన ప్రకారం ఏ రాష్ట్ర ఆచార సంప్రదాయాలు, సివిల్, క్రిమినల్ చట్టాలు, భూయాజమాన్య మార్పిడి వంటి వాటికి రక్షణ కల్పిస్తున్నాయి
  **– నాగాలాండ్**
- అసోంలోని గిరిజన ప్రాంతాల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన నిబంధన ఏది?
  **– 371 (బి)**
- 371 (సి) నిబంధన ఏ రాష్ట్రంలోని కొండ ప్రాంతాల పరిరక్షణకు ఉద్దేశించినది?
  **– మణిపూర్**
- 371 (డి) నిబంధన దేనికోసం ఉద్దేశించినది?
  **–ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానికులకు రాష్ట్రపతి విద్య, ఉపాధి రంగాలలో సమాన అవకాశాలు కల్పించవచ్చు.**
- భారత రాజ్యాంగంలో 371 (డి) నిబంధనను ఎప్పుడు చేర్చారు?
  **– 1974**
- ఏ నిబంధన ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు?
  **– ఆర్టికల్ 371 (ఇ)**
- ఆర్టికల్ 371 (ఎఫ్) ప్రకారం సిక్కిం శాసనసభలో ఉండాల్సిన కనీస సభ్యుల సంఖ్య?
  **– 30 మంది**
- మిజోరం రాష్ట్రానికి ప్రత్యేక రక్షణలు కల్పించే నిబంధన?
  **– ఆర్టికల్ 371(జి)**
- ఏ నిబంధన ప్రకారం అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర శాంతిభద్రతలకు సంబంధించి రాష్ట్రపతి ఆదేశాల మేరకు గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలు లభిస్తాయి
  **– ఆర్టికల్ 371 (హెచ్)**
- గోవా అసెంబ్లీలో కనీసం 30 మంది సభ్యులుండాలని స్పష్టం చేసే నిబంధన ఏది?
  **– ఆర్టికల్ 371 (ఐ)**
- ఆర్టికల్ 371 (జె) నిబంధన ఏ ప్రాంతానికి సంబంధించినది?
  **– హైదరాబాద్ – కర్ణాటక ప్రాంతం**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర పక్షి?
  **– నల్లమెడ క్రేన్**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర పుష్పం?
  **లోటస్(తామర పువ్వు)**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర వృక్షం?
  **చినార్ చెట్టు**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర జంతువు
  **హంగుల్/కాశ్మీర్ స్టాగ్**
- జమ్ము కాశ్మీర్ మొత్తం రాష్ట్ర జనాభా ఎంత?
  **– 1,25,41,302**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర జనసాంద్రత ఎంత?
  **– 56 ప్రతి చదరపు కిలోమీటర్‌కు**
- జమ్ము కాశ్మీర్ మొత్తం విస్తీర్ణం ఎంత?
  **– 2,22,236 చదరపు కిలోమీటర్లు**
- జమ్ము కాశ్మీర్ రాష్ట్ర అక్షరాస్యత శాతం?
  **– 67.16శాతం**
- జమ్ము కాశ్మీర్‌లో అత్యధిక జనసాంద్రత కలిగిన జిల్లా ఏది?
  **– గందేర్‌బల్ జిల్లా (1148)**
- జమ్ము కాశ్మీర్‌లో అత్యధిక అక్షరాస్యత కలిగిన జిల్లా?
  **– జమ్మూ (83.45శాతం)**
- జమ్ము కాశ్మీర్‌లో అత్యధిక లింగ నిష్పత్తి ఉన్న జిల్లాలు?
  **కుల్గామ్, శుపియాన్ జిల్లాలు (951/1000)**
- లడఖ్ రాజధాని ఏది?
  **–లేహ్**



కొల్లు శ్రీనివాస్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్